

# 50 ఏళ్ల విరసం

## పయనం ప్రభావం

Limited Edition

సంపాదకుడు

ఎ.కె. ప్రభాకర్

ISBN-978-93-81172-19-3

for ebook: www.kinige.com
Website: telugubooks.com



■ ప్రచురణ సంఖ్య: **62**

■ మొదటి ముద్రణ:
అక్టోబర్ 2020

■ **50 ఏళ్ల విరసం**
**పయనం-ప్రభావం**
**(1970-2020)**
(వ్యాసాలు)

(50 YEARS VIRASAM
Journey & Impact)

■ సంపాదకుడు: **ఎ. కె. ప్రభాకర్**
**ఫోన్: 76800 55766**

■ పబ్లిషర్స్
**ప ర్ స్పె క్టి వ్స్**
సామాజిక శాస్త్రం / సాహిత్యం
ఫ్లాట్ నెం. 305,
ఇ.నెం. 2-2-647/182/ఎ3
హిమశివ అపార్ట్‌మెంట్స్
బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ - 13.
ఫోన్: 83329 34548

**వెల: ₹ 230/-**

■ కవర్ డిజైన్ (ముఖచిత్రం)
**క్రాంతి**

■ కంపోజింగ్ & లే అవుట్
**అక్షర క్రియేటర్స్**
ఎజి-2, 'ఎ' బ్లాక్,
మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్
హైదర్‌గూడ,
హైదరాబాద్ 500 029
ఫోన్: 040-2970 1939

■ ముద్రణ
**హిమాలయ గ్రాఫిక్స్**
ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
హైదరాబాద్ - 500 020.
ఫోన్: 040-4230 6884

■ సోల్ డిస్ట్రిబ్యూటర్స్
**నవోదయ బుక్‌హౌస్**
ఆర్యసమాజ్ ఎదురు వీధి
కాచిగూడ చౌరస్తా
హైదరాబాద్ - 500 027
ఫోన్: 040-2465 2387

# ఇదీ నడక

❖ విరసం 50 ఏళ్ల సభలు... - వరవరరావు సందేశం ... vi
❖ 1970 జులై 4 - ఆర్కె ... x

## వ్యాసాలు

1. విరసం - ప్రేమ, ఆరాధన, అంచనా
- కె. శ్రీనివాస్ ... 15
2. తెలుగుకవిత్వంపై రెపరెపలాడుతున్న విప్లవకవిత్వ ఎర్రజండా
- నారాయణస్వామి వెంకట యోగి ... 27
3. విరసం ముందు మరో సవాలు
- ఖాదర్ మొహియుద్దీన్ ... 61
4. మనిషెత్తు కథ కోసం విరసం
- ఎ.కె. ప్రభాకర్ ... 67
5. అస్తిత్వపు ఆక్రోశం వినాల్సిన విరసం
- నూకతోటి రవికుమార్ ... 89
6. విప్లవ నవలాప్రపంచం-ప్రజాదృక్పథం
- రాచపాళెం చంద్రశేఖర రెడ్డి ... 99
7. అడవికీ మైదానానికీ ప్రజావారధి 'విరసం'
- గుర్రం సీతారాములు ... 106
8. తెలుగు సాహిత్యవిమర్శ : విరసం ప్రస్థానం-ప్రభావం
- కాత్యాయనీ విద్మహే ... 111
9. తెలుగు సాహిత్యంలో దృక్పథ సంక్షోభం-విరసం ప్రాసంగికత
- మోహన సుందరం ... 145
10. ప్రత్యామ్నాయ సాహిత్య ప్రచురణ, పత్రికారంగాల్లో విరసం
- పలమనేరు బాలాజీ ... 153
11. విరసం చేసింది, చేయవలసింది
- హరగోపాల్ ... 166
12. తాత్త్విక చౌరాస్తాలో యాభై ఏళ్ల విరసం
- భార్గవ ... 179

## స్పందనలు


| | | | |
|---|---|---|---|
| 1. | కొత్త ఉద్యమాలు-కొత్త సవాళ్లు | - సూరేపల్లి సుజాత | ... 185 |
| 2. | విరసం ఒక సాంస్కృతిక ప్రభంజనం | - ఎబికె ప్రసాద్ | ... 189 |
| 3. | కొన్ని ప్రశ్నలు | - అరణ్య కృష్ణ | ... 191 |
| 4. | విరసం ఒక దిక్సూచి | - భూమన్ | ... 195 |
| 5. | విరసంతో నా ప్రేమ | - ప్రసాదమూర్తి | ... 198 |
| 6. | దిగులుపొదల ధిక్కారం | - కొండేపూడి నిర్మల | ... 203 |
| 7. | యాభై యేళ్ల విరసం - ఒక నిప్పులబాట | - జి. వెంకటకృష్ణ | ... 206 |
| 8. | విరసం'తో' నేను | - కె.ఎన్. మల్లీశ్వరి | ... 210 |
| 9. | ఒక సంభాషణ | - శ్యామ్ | ... 213 |
| 10. | సాహిత్య సమాజానికి నైతికశక్తి | - జి. రోహిత్ | ... 218 |
| 11. | విరసం లోపల - వెలుపల! | - ఒమ్మి రమేష్‌బాబు | ... 221 |
| 12. | విరసం పయనం - ప్రభావం | - సుంకిరెడ్డి నారాయణరెడ్డి | ... 226 |
| 13. | విరసం- నాకు తెలిసిన చిన్ని కోణం | - వి. ప్రతిమ | ... 229 |
| 14. | కులనిర్మూలన పోరాటం- విరసం బాధ్యత | - దుడ్డు ప్రభాకర్ | ... 236 |
| 15. | విరసానివే ముందున్న రోజులు | - రంగావజ్ఝల భరద్వాజ | ... 241 |
| 16. | ఫాసిజం పడగనీడలో విరసం ప్రాసంగికత | - కాసుల లింగారెడ్డి | ... 246 |
| 17. | విప్లవ రచయితలారా! మీరెటువైపు? | - లెల్లె సురేష్ | ... 252 |
| 18. | విరసం నా ఆకాంక్ష | - యస్.జె. కళ్యాణి | ... 254 |
| 19. | నిరంతర జ్వాజ్వల్యమానం- విరసం గమనం | - గాజోజు నాగభూషణం | ... 261 |
| 20. | విరసానికి వెయ్యేళ్లు | - శ్రీరామ్ పుప్పాల | ... 264 |
| 21. | విప్లవ సాహిత్యం నవనవోన్మేషం! | - హెచ్చార్కె | ... 269 |

# విరసం - ప్రేమ, ఆరాధన, అంచనా

కె. శ్రీనివాస్

విప్లవ రచయితల సంఘం గురించి ఏమనుకుంటున్నానో ఆ సంస్థ మీద ఎంత ప్రేమ ఉన్నదో, ఎంతగా దాన్ని ఆరాధిస్తానో మొదటగా వివరంగా చెప్పి, ఆ తరువాత మాత్రమే విరసం మీద ఉన్న పరిశీలనలు చెప్పడం మర్యాద, శ్రేయస్కరం అని నాతో సహా ఎవరు అనుకున్నా, అది ఏమంత మంచి విషయం కాదు. పైగా అట్లా అనుకోవడం విరసాన్ని తక్కువచేసి ఆలోచించడం అవుతుంది. నిష్కర్షగా ఉండడం విరసం పాటించాలనుకునే విలువ. తన మీద విమర్శల్లో కూడా ఆ సంస్థ ఖచ్చితాన్నే ఆశిస్తుంది. కాకపోతే, ఖచ్చితం వేరు, కాఠిన్యం వేరు. అసలు భావచర్చల భాషా శైలుల్లో మిత్ర, శత్రు పరిగణన ధ్వని ఉండకూడదు. లాలించి, బుజ్జగించి మాత్రమే ఎవరి తప్పొప్పులైనా చెప్పే పరిస్థితి ఉండకూడదు. అట్లాగే, నంగినంగిగా మాత్రమే అభిప్రాయాలు వ్యక్తం చేయవలసినంత మొహమాటాలు కూడా ఉండకూడదు. విమర్శలో వచనం సాధ్యమైనంత సూటిగా, ఆవేశరహితంగా ఉండాలి. విమర్శించేటప్పుడే కాదు, ప్రశంస సమయంలోనూ నిగ్రహం అవసరం.

విరసానికి అర్ధ శతాబ్ది వయస్సు వచ్చిందంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. కత్తుల వంతెన లాంటి కాలాన్ని దాటుకు రాగలిగిందంటే, ఇంకా నాలుగు కాలాల పాటు కొనసాగింపు వాగ్దానం ఇస్తున్నదంటే విశేషమే. వేడి మీద ఉన్న మనుషులు, సమాజాలు, సంస్థలు కొంతకాలానికి చల్లారిపోవడం, నెమ్మదించడం చూస్తాము. విరసం అట్లా కాదు. అదింకా నిషేధాల పొలిమేరల్లోనే సంచరిస్తున్నది, నిర్బంధాలను ఆహ్వానిస్తూనే ఉన్నది. మంచోచెడో చెప్పలేను కానీ, తనను తాను 'నిప్పు' లా నిలుపుకునే స్వభావమేదో ఆ సంస్థకు ఉన్నది. (నిప్పు- అన్న మాటను ఒక నిషిద్ధ, బహిష్కృత,

అస్పృశ్య, ప్రమాదకర అస్తిత్వం- అన్న అర్థంలో వాడాను.). బహుశా, ఈ లక్షణమే, విరసం సొంత ఆవరణని, ప్రభావితం చేయగలిగిన కైవారాన్ని విస్తృతి రీత్యా పరిమితం చేస్తున్నదా? కఠోర క్రమశిక్షణను తట్టుకుని, నిబద్ధతా పరీక్షలు నెగ్గగలిగే వారు మాత్రమే విరసం 'లోపల' ఉంటున్నారా? బౌద్ధ సంఘాలలో వలె మానవ అసాధ్యమైన నైతికవర్తనను విధించడం, అంతిమంగా నిరోధకంగా పనిచేస్తున్నదా? ద్వంద్వ ప్రమాణాలకు, కాపట్యానికి కూడా అనివార్యంగా కొంత తావు ఇస్తున్నదా? సమాధానాల కంటె చర్చను ఎక్కువ ఆశిస్తున్న ప్రశ్నలు ఇవి.

నక్సల్బరీ ఉద్యమం లాగానే విరసం కూడా ఒక నూతన ఆవిష్కరణ, అదే సమయంలో ఒక కొనసాగింపు కూడా. కమ్యూనిస్టు రాజకీయాల ఆత్మ విమర్శ-నాత్మక కొనసాగింపు నక్సల్బరీ, శ్రీకాకుళంగా పరిణమిస్తే, అభ్యుదయ సాహిత్యో ద్యమంపై తీవ్రవిమర్శగా విప్లవసాహిత్యోద్యమం వచ్చింది. ఆధునిక తెలుగు సాహిత్యచరిత్రగా ప్రసిద్ధమయిన కథనంలో ఈ పరంపర ఒక భాగం. గురజాడతో ప్రభావితుడై, భావగీతాలు కూడా రాసి, నవ్య కవిత్వం నుంచి అభ్యుదయ కవిత్వం లోకి వచ్చి, విప్లవకవిగా మారిన శ్రీశ్రీ, ఆయనతోపాటు అనేకమంది సీనియర్ ప్రగతిశీల రచయితలు విరసం ఏర్పాటులో కీలకం కావడం- విరసం ఆవిర్భావానికి శిష్టసాహిత్యరంగంలో ఒక నైతికతను, ప్రతిష్ఠను అందించింది. దిగంబరకవులు తిరగబడు కవులతో సహా అప్పుడు వీస్తున్న గాలి విరసాన్ని ఝంఝామారుతం చేసింది. నూతన సమాజ స్థాపన సాధ్యమనే ఆశ, అందుకు ప్రయత్నించాలనే ప్రేరణ, సాధకులైన వారి ఆరాధన- నాటి యువతరానికి, సాహిత్యరంగంలోని పురోగామి వాదులకు విరసం అందించిన సాధనాలు. వెనుకబడిన కమ్యూనిస్టులకు, విప్లవ వాదులకు మధ్య జరిగిన సాహిత్య, సైద్ధాంతిక చర్చలు ఆనాటి భావవాతావరణాన్ని క్రియాశీలంగా నిలిపాయి. శ్రీశ్రీ పరంపరను అందిస్తే, శివసాగర్ విప్లవకవితకు కొత్త నమూనాను అందించారు. జాజ్వల్యమాన మైన ఆ కాలం, సాహిత్యం తననుతాను పుటం పెట్టుకున్న కాలం. నిజానికి శ్రీకాకుళం ముగిసిపోతున్న సమయంలో విరసం ఆవిర్భవించింది. విరసం ఆరంభ సంవత్సరాలు దేశవ్యాప్తంగా కూడా విప్లవోద్యమం అణగారిపోతున్న సమయం. రాజకీయ క్షేత్రంలో తప్పెక్కడ జరిగిందో సుదీర్ఘ సమీక్ష జరిగిన వేళ, నిప్పు ఆరిపోకుండా విరసం కాపాడింది. అరెస్టులు, నిర్బంధాలు, హత్యలు, చీలికలు, నిబద్ధత/నిమగ్నత చర్చలు- విరసం చరిత్రలో సంచలన, కీలక ఘట్టాలు అనేకం.

ఆశను ఒక జెండా లాగా ఎగరేసిన విరసం మీద నాకు ప్రేమ ఉన్నది. దాని సాహసోపేతమైన మనుగడ మీద ఆరాధన ఉన్నది. అదే సమయంలో నాదైన

# విరసం ముందు మరో సవాలు

ఖాదర్ మొహియుద్దీన్

ఒక సాహిత్య విద్యార్థిగా నాకు ఊహ తెలిసేనాటికి నేను అభిమానించే కవులు, రచయితల్లో ఎక్కువమంది విరసంలోనే ఉన్నారు. శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబ రావు, రాచకొండ విశ్వనాథశాస్త్రి, కాళీపట్నం రామారావు, కె.వి. రమణారెడ్డి, శివ సాగర్, నగ్నముని, వరవరరావు, చెరబండరాజు వంటి యోధానుయోధులు విరసం సభ్యులు.

అందుకే ఆ సంస్థను వ్యక్తిగతంగా నాకు దిశానిర్దేశం చేసే ఒక దిక్సూచిగా భావించాను.

***విరసం చరిత్రను సృష్టించింది***

భాషనీ, సాహిత్య పరిభాషనీ కదిలించింది విరసం. సజీవమైన భాషాసంపర్కం కోసం సాహిత్యాన్ని పదేపదే ప్రజల దగ్గరికి తీసుకువెళ్లింది. సాహిత్య దృక్పథంలో మౌలికమైన మార్పులు తీసుకు వచ్చింది. ప్రాంతీయ మాండలికాలను సాహిత్యంలో సుస్థిరం చేసింది.

వచన సాహిత్యంలో అల్లం రాజయ్య తదితరుల కృషి తెలుగు సారస్వతాన్ని సుసంపన్నం చేసింది.

శివసాగర్ సారథ్యంలో వచన కవిత్వాన్ని ఒక మలుపు తిప్పింది. ప్రజల పాటకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసింది. గద్దర్, వంగపండు సాంస్కృతిక యుద్ధ నౌకలుగా నిలిచారు.

సాహిత్య విమర్శకు శాస్త్రీయమైన పునాదులను నిర్మించింది.

సాహిత్యచరిత్ర నిర్మాణంలో ప్రామాణిక పద్ధతులను ప్రవేశపెట్టింది.

నిజాన్ని నిర్భయంగా అభివ్యక్తం చేసే నైతిక స్థైర్యాన్ని ఒక సాహిత్య విలువగా నిలబెట్టింది.

సాహిత్యం, కళల పరిధినీ, తెలుగు సమాజం చైతన్యస్థాయినీ విరసం విస్తృతం చేసింది.

భావకవులు ప్రకృతిని ఒక అబలని చేశారు. అపారమైన ప్రకృతి శక్తిని కన్నీళ్ల కింద ఖర్చు చేశారు. విప్లవ కవులు, రచయితలు ఆ శక్తిని సబలను గావించారు. ఉత్తేజానికి ప్రతీకను చేశారు. ప్రకృతిని తిరిగి ప్రజలపరం చేయటం కోసం పోరాటాలకు ప్రాణం పోశారు.

విరసం సాహిత్యాన్ని ప్రకృతీకరించింది. గిరిజనీకరించింది. తద్వారా సాహిత్యానికి నూతన జవసత్వాలను జత చేసింది.

సాహిత్యం, కళల పరిమితులను గుర్తించింది. రచన ఆచరణకు పూర్వ రంగం అని ప్రపంచానికి చాటి చెప్పింది.

విప్లవ రచయితల సంఘం ఆవిర్భావానికి పూర్వం రాజకీయాలకు ఇంత సమీపంగా సాహిత్యం ఎన్నడూ లేదు. కవిత్వాన్ని సాహిత్యాన్ని నేరుగా సమాజంతో ముడివేసే సహజమైన పలుకుబడులు, నుడికారాలు సయితం రంగప్రవేశం చేయలేదు.

సాహిత్యంలోనూ రాజకీయాల్లోనూ అనిర్దిష్టత నుంచి నిర్దిష్టతకీ, సర్వనామాల నుంచి నామవాచకాలకీ ప్రయాణించడమే కాదు అడవికీ, వెన్నెలకీ వున్న అర్థాలను పూర్తిగా తలకిందులు చేసింది. అనేక నూతన అవధారణలను ఆవిష్కరించింది.

### *ఏటికి ఎదురీదింది విరసం*

ఈ యాభయ్యేళ్ల కాలంలో కనీసం మూడున్నర దశాబ్దాలపాటు తెలుగు సాహిత్యాన్ని శాసించింది విరసం. మూడు తరాల రచయితలు, కవులు, కళాకారులను విశేషంగా ప్రభావితం చేసింది.

ఇంతటి సాహసం, ఇంతటి సంకల్పబలం, ఇంతటి నిబద్ధత, ఇంతటి మేధాసంపన్నత కలిగిన సంస్థ విరసం తరువాతి కాలంలో మరొకటి ఏదీ ఉనికిలోకి రాలేదనటం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. గతంతో పోల్చుకుంటే విరసం చాలా బలహీనపడి వుండవచ్చు. కానీ ఒక సంస్థగా, ఒక వ్యవస్థగా దాని క్రెడిబిలిటీ ఏ మాత్రం తగ్గలేదు. కారణం దాని త్యాగాలు, అది అనుభవించిన అణచివేతలు, నిర్బంధాలు. ప్రజలు త్యాగాలను గుర్తిస్తారు. త్యాగాలను కీర్తిస్తారు. అయితే ఇక్కడ పరిగణనలోకి తీసుకోవలసిన అంశం మరొకటి కూడా వుంది. ప్రజలు ప్రేక్షకులుగా మాత్రమే వుంటున్నారు తప్ప తాము ప్రమేయం కల్పించుకోవాలని భావించటం లేదు. త్యాగాలు, రిస్కులు తమవల్ల సాధ్యమయ్యే వ్యవహారం కాదనుకుంటున్నారు.

# అస్తిత్వపు ఆక్రోశం వినాల్సిన విరసం

*డా॥ నూకతోటి రవికుమార్*

***చిరకాలం జరిగిన మోసం***

సత్యాన్ని కౌగలించుకోవటానికి మరణాన్ని ఆవాహన చేసుకోగలిగిన తెగువ ఉండాలి. నిజాన్ని ప్రేమించటానికి రక్తాన్ని ధారపోయగల ధీరత్వం ఉండాలి. ఈ తెగువ, ధీరత్వాలను జీవితం చేసుకోగలిగిన సాహిత్యం కోసం తెలుగునేల నెత్తుటి జీరలు నిండిన నిద్రలేని కళ్లతో బతుకుని కాగడా చేసి ఎదురుచూస్తూనే ఉన్నది.

ఈ ఎదురుచూపుల తోవలో 1100 ఏళ్లు దాటిపోయాయి. పోనీ, ఇప్పుడైనా, సత్యం కొంచెంకొంచెంగా కనులు విచ్చుకుని చూస్తుందేమో అనే ఆశ మొలకెత్తినప్పుడల్లా, ఆశని తునుమాడే కత్తులు నూరంచులతో దండెత్తుతూనే ఉన్నాయి. వంచనని కిరీటం చేసుకున్న సాహిత్యకారుల చేతుల్లో సాహిత్యాక్షరం నిరతం వంచనకు గురవుతూనే ఉంది. చివరికది వంచకుడి రక్తంతో వంచననే చాటుతున్నది. వంచనని పరమార్థంగా దేశమంతా విస్తరిస్తూ చివరికది సత్యం ఆనవాళ్లే గుర్తించలేనంతగా మనకాలాన్ని, మన ఉనికిని బందీని చేసింది. నిజానికి 11వ శతాబ్దపు నన్నయ్య తెలుగులో ఇటువంటి సాహిత్యానికి నాందీగీతం పాడాడు. నన్నయ్యకంటే ముందే ఉన్న అద్భుత మౌఖిక సాహిత్యం, శ్రమజీవుల సాహిత్యం రికార్డు కాకుండా పోయింది. నిజానికి లిపులు నాగరికతకు చిహ్నాలని మనం మురుసుకుంటున్నాం కానీ, లిపికి అందని మట్టిలో మణిగిన అనేకానేక జీవన స్వరాల పార్శ్వాలు రికార్డుకు నోచుకోకుండానే అంతరించిపోయాయి. మట్టిని ప్రేమించటం, పంటని ప్రేమించటం, శ్రమని అవధరించటం వంటివన్నీ అనాగరిక ప్రమాణాలు అయిపోయాయి. మట్టిమీద పారాడిన పాటలు గాలిలో తేమగా కూడా లేకుండాపోయాయి. తెలుగులో లిఖిత సాహిత్యం ప్రారంభమే దేశీయమైన ఇతివృత్తాలని, సాహిత్యప్రక్రియలను హత్యచేస్తూ పుట్టింది, నిరాకరిస్తూ ఎదిగింది. భూమిని సాగుచేసి బువ్వ పెట్టి కోట్లాది

జీవితాలను రక్తమాంసాలతో రంగరించిన రంగురంగుల ఇంద్రధనుస్సులను నిరాకరించి ఒకే రంగుని ఇవ్వటానికి సాహిత్యం, సంస్కృతి తమ వంతు హంతక పాత్రని అత్యంత సాత్వికంగా తెలుగు నేలలో సాగు చేశాయి. దేశీయమైన బతుకు బతుకు కాకుండాపోయింది. దేశీయమైన పాటలు లొల్లాయి పాటలయ్యాయి. దేశీయమైన ఇతివృత్తాలు అస్పృశ్యాలయ్యాయి. దేశీయమైన పద్యాలు 'మార్గా'నికి అంటుబడనివిగా నెట్టేయబడ్డాయి. దేశీయమైన పదాలు గ్రామ్యాలుగా గెంటేయబడ్డాయి. వస్తు రూపాల్లో ఇటువంటి ఈ ప్రారంభాన్ని వెయ్యేళ్లకు పైగా తెలుగు సాహిత్యం పక్కాగా అనుసరించింది. ఇలా అనుసరించటం అనే క్రియకు కిరీటాలు పెడుతూ అనేకానేక సత్యాలకు సమాధులు తీస్తూ పోయింది. అలా ఆ కిరీటాలను అకాడమీలను చేసింది. అలా ఆ అకాడెమీలు తయారుచేసిన సాహిత్య వ్యాఖ్యానం మరింతగా సత్యానికి తవ్వి పూడ్చిన సమాధుల మీద గులాబీమొక్కలు నాటి సుందర ఉద్యానవనాలు చేసింది. సత్యాన్ని అవధరించిన మట్టి మూల్గులు మనకి వినబడనంతగా దళసరి చర్మంతో మొద్దుబారిపోయాం. మౌఖికం మోటుదైపోయి రాత రాజై కూర్చుందన్న జి. కళ్యాణరావు మాటల్లోంచి సాహిత్యాన్ని అవలో కించి చూసినప్పుడు మింగుడుపడని అనేక సత్యాలు మనకు ద్యోతకం అవుతున్నాయి. సత్యానికి సమాధి కట్టటానికి విడతలవారీగా ఇటుకలు పేర్చటానికి లిఖిత సాహిత్యం తన వంతు కృషిని గట్టిగా చేస్తూ వచ్చిన పరిణామక్రమాన్ని అధ్యయనం చేయటం ఇవాళ అత్యవసరం అనిపిస్తున్నది. మెయిన్ స్ట్రీమ్ సాహిత్యం అని మనం భావిస్తున్నది ప్రణాళికాబద్ధంగానే సత్యాన్ని అడుసులోకి తొక్కటానికి చేసిన ప్రయత్నమని కూడా చర్చ జరగాల్సి వుంది. నిజానికి నన్నయకు అటుఇటుగా ఉన్న నన్నెచోడుడు 'వస్తుకవిత'కు దారులు వేసినా ఆ దారులు చెరిపేయబడ్డాయి. మతాచరణకు లోబడి వున్నప్పటికీ, నన్నెచోడుడు తదితర శివకవులు చాటిన సాహిత్య విలువలు అత్యంత నిరాదరణకు గురయ్యాయి. శివకవుల సాహిత్యం స్వీకరించిన దేశీయమైన సాహిత్య ప్రక్రియలు, ఇతివృత్తాలు, అభివ్యక్తి వైఖరులు, శైలీశిల్పాల మీద తర్వాతి కాలం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించింది. నన్న'యార్యుడు' చూపిన మార్గంలో వెయ్యేళ్లు ప్రయాణించటమే కాదు, సదరు ఆర్య సంస్కృతిని మరింత జాగరూకంగా, మరింత వంచనాత్మకంగా మెయిన్‌స్ట్రీమ్ సాహిత్యంగా కొనియాడడం జరిగింది. అదే ఆస్థాన సాహిత్యంగా చెలామణీ అయి సమాజాన్ని మరింత వెనక్కి నడిపించింది. వైష్ణవ, శైవ ఆధిపత్యాల మధ్య దేశీయమైన సాహిత్యం అణగారి పోయింది. స్త్రీ సరుకయ్యింది. అక్షరం అమ్మతనం కోల్పోయేలా, అమ్మలు దేవతలై పూజించబడి సామాజికంగా స్త్రీలు శతధా సహస్రధా అణచివేయబడ్డారు. తెలుగు సాహిత్యం ఈ అణచివేతకు కోరస్ పాడింది. ప్రాచీన సాహిత్యంలో స్వర్ణయుగంగా భావించబడుతున్న ప్రబంధ యుగంలో మానవీయ విలువలు మరింతగా దిగజారాయి. నిజానికి సాహిత్య విలువలనేవి వెయ్యేళ్లు మృగ్యమైపోయాయి.

# అడవికీ మైదానానికీ ప్రజావారధి 'విరసం'

*డా॥ గుర్రం సీతారాములు*

ఒక బలమైన ప్రజా ఉద్యమం బయలుదేరినప్పుడు దాని ప్రభావం ఉపరితల నిర్మాణంలో సకల రంగాల మీద ఉంటుంది అనడానికి పందొమ్మిది వందల డెబ్బైలో మొదలైన విరసం ఒక ఉదాహరణ. నక్సల్బరీ రాజేసిన నిప్పురవ్వల వెలుగులో బయలుదేరిన శ్రీకాకుళ పోరాటం నాటి కవిలోకానికి ఒక దిశానిర్దేశం చేసింది. సుబ్బారావు పాణిగ్రాహి పాట, పంచాది దంపతుల త్యాగం, కోరన్న మంగన్నల బలిదానం ఒక చారిత్రిక ప్రత్యామ్నాయ పోరాటాలకు పునాదిగా పని చేశాయి. జాతీయోద్యమ పోరాటానికి బీజాలు వేసిన అనేక కళాపోరాటాలలో అభ్యుదయ రచయితల సంఘం పోషించిన నిర్ధారక పాత్ర ఎంతోకాలం నిలబడలేకపోయింది. అరసం ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయాలను 'విప్లవ పోరాటం వెల్లగుర్రం స్వారీ అనుకున్నావా స్వామీ పులిగుహలోకి వెళ్ల సాహసించినవాడే పులి పిల్లను పట్టి తెస్తాడు, వెయ్యి కత్తివేట్లకు జంకని వాడే రాజును పదవీభ్రష్టుణ్ణి చేస్తాడు' అని విరసం తిరస్కరించింది. ఈ మాట అనే నాటికి విరసం ఒక్క ఏడాది నెల బాలుడు. ఆ నెలబాలుడు పెరిగి పెద్దవాడై వినూత్న జీవన మహాకావ్యాన్ని రచించాడు. ఉద్యమద్రోహులను నిరసిస్తూ ఉద్యమం ఆగదు అని పిలుపునిచ్చిన శివసాగర్ కాల పురోగమనాన్ని విరసానికి దిశానిర్దేశం చేశాడు. నాటి సమాజంలో సాహిత్యంలో పెరిగిన నిష్క్రియాపరత్వాన్ని నాటి దిగంబరకవులు పారద్రోలితే అదే స్ఫూర్తితో ఒక నయా సాహిత్య వాతావరణాన్ని సృష్టించి ఒక బలమైన పొలిటికల్ నినాదంగా మార్చాడు.

అలా ముందుకు వచ్చిన శ్రీకాకుళ పోరాటాన్ని ఆ పోరాట వారసత్వాన్ని కొనసాగించాల్సిన చారిత్రక బాధ్యత కవుల మేధావుల ముందు ఉంది అని ప్రగతిశీల శక్తులు ప్రతినబూనాయి. దిగంబర కవితా ఉద్యమం ఒక రాజకీయ నిర్మాణరూపాన్ని

తీసుకోలేక పోయింది. మరోవైపు పార్లమెంటరీ రాజకీయాలలో పెరిగిన నిష్క్రియా-పరత్వం, బలహీనమైన ప్రతిపక్ష రాజకీయాలు ఒక బలమైన ధిక్కారస్వరం కోసం ఎదురు చూశాయి. ఆ సంక్షుభిత కాలంలో ఆవిర్భవించిన విరసంను విశాల ప్రజానీకం చారిత్రక అవసరంగా భావించింది. అది కేవలం కవితాలోకం మీదనే కాకుండా విశాల ప్రజానీకం మీద తీవ్రమైన ప్రభావం చూపింది. అది నిజమైన ప్రజా రాజకీయాలను ఎత్తిపట్టింది. శ్రీకాకుళ నుండి సిరిసిల్ల, జగిత్యాలదాకా కళింగ నగర్, నందిగ్రాం నుండి జనతన సర్కార్‌దాకా ఐదు దశాబ్దాల ప్రజాపోరాటాలకు ఒక దిశానిర్దేశం చేసింది. ఒక సాహిత్యసంస్థ ఇంతటి బలమైన మేధోధారను సుదీర్ఘ కాలం మోయడం సామాన్యమైన విషయం కాదు. దాని వెనక అనేక త్యాగాలు ఉన్నాయి, ఛిద్రమైన స్వప్నాలు ఉన్నాయి. అసామాన్య పోరాట పరంపర ఉంది. నాలుగు దశాబ్దాల ప్రజా ప్రత్యామ్నాయ పోరాటాలకు సాకబోసిన సాహసవంతుల తెగువ ఉంది. 'అది శత్రువు గుండెల్లో విషపుబాణంలా, ద్రోహి పక్కలో మృత్యు శూలంలా, ధనికస్వామ్యపు మెడను విరిచే గండ్రగొడ్డలి చండ శౌర్యంతో' మర తుపాకులు బుజాన వేసుకొని ధర్మయుద్ధంకై బయలుదేరింది. నిజమైన ప్రజా రాజకీయాలను ఎత్తిపట్టడం మూలంగా నాటి ప్రజాపోరాటాలకు విరసం ఒక వాహిక అయ్యింది. దాని ఉనికి, అస్తిత్వం ప్రజాధిక్కారం నుంచి పురుడు పోసుకుంది. ఒకటి నిజం. నాటి ప్రజాపోరాటాలలో అడవికీ మైదానానికి ఒక సాహిత్యవారధిగా విరసం పనిచేసింది.

ఈ దేశంలో ఆదివాసీ ధిక్కారానికి వందల ఏళ్ల ప్రతిఘటనా పోరాట చరిత్ర ఉంది. ఒకనాటి బిర్సాముండా కావొచ్చు, రాంజీ గోండ్, కొమురం భీము కావొచ్చు. ఇవ్వాళ జనతన సర్కార్ కేంద్రంగా నడుస్తున్న ప్రజాప్రత్యామ్నాయ పోరాటం వర్తమాన మనోఫలకం మీద చెరగనిముద్ర వేశారు. ఈ దేశ మూలవాసుల ఉనికి ప్రమాదంలో పడిన సమయాన, మైదాన ప్రాంతం బలహీనమైన కాలాన, ఆ పోరాట వారసత్వాన్ని కొనసాగించింది మొదటి నుండీ ఆదివాసీలే. ఆ ఆదివాసీ నిల బడేందుకు అడుగు జాగా కూడా మిగలకుండా చేసే కుట్రకు తెరతీసింది వర్తమానం. ఆదివాసీ అస్తిత్వ ప్రతీక అయిన కొమురం భీము చరిత్రను ఎత్తిపట్టింది విరసం. ప్రజలే నిజమైన విప్లవ నిర్మాతలు అనే సూక్తికి చిరునామా మారిన చరిత్ర అది. ఆధిపత్య చర్చల్లో కనబడకుండా వినబడకుండా మాయం అయిన మట్టి మనుషుల ధిక్కారానికి ప్రతీక అయిన రాగో సాహిత్యంలో తిరుగుబాటు ప్రతీక అయ్యింది. తద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవానికి సైద్ధాంతిక చర్చలకు దారితీసింది.

డెబ్బయ్యో దశకంలో సకల రంగాల వైఫల్యం మీద ప్రత్యామ్నాయ పాత్ర పోషించి, ఐదు దశబ్దాలుగా నిర్బంధాలకు వెరవకుండా నిక్కచ్చిగా సుదీర్ఘ కాలం ప్రజా రాజకీయాలను నిలబెట్టే క్రమంలో విరసం ఒక సంఘంగా అనుభవించిన నిర్బంధాలు, అది పోషించిన నిర్ణాయక త్యాగమయపాత్ర చిన్నదేంకాదు.

# తెలుగు సాహిత్యంలో దృక్పథ సంక్షోభం విరసం ప్రాసంగికత!

మోహన సుందరం

"సాంస్కృతిక విప్లవోద్యమం రాజకీయ ఆర్థిక విప్లవోద్యమాల ప్రతిబింబంగా వుండి వాటి విజయానికి ఉపకరిస్తుంది."

-కామ్రేడ్ మావో (నూతన ప్రజాస్వామ్యం)

నక్సల్బరీ, శ్రీకాకుళాల్లో తడిచిన నెత్తుటిజెండాని పైకెత్తుకొని నిత్యనిర్బంధాల, నిషేధాల కత్తుల వంతెన మీదుగా అప్రతిహతంగా సాగుతూ యాభై ఏళ్ల మైలు రాయిని చేరుకొన్న విప్లవ రచయితల సంఘానికి విప్లవాభివందనాలు.

మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు చెప్పినట్లు యిప్పటివరకూ వున్న సమాజ చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్రే. వర్గసమాజంలో వర్గ ధర్మమే వుంటుంది. వర్గ దండమే వుంటుంది. బౌద్ధికరంగంలో వర్గముద్ర లేని అంశం ఒక్కటి కూడా వుండదు.

ఉత్పత్తి సామాజికం. సామాజిక ఉత్పత్తి సామాజిక సంబంధాల్ని ఏర్పరుస్తుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి దశను బట్టే ఉత్పత్తి సంబంధాలు వుంటాయి. ఉత్పత్తి శక్తుల ఉత్పత్తి సంబంధాల మొత్తాన్ని ఆర్థిక పునాది అంటారు. భౌతికమైన ఈ ఆర్థిక పునాది నుంచే న్యాయశాస్త్రం, రాజకీయాలూ, నైతిక విధులు, మతం, తత్వ శాస్త్రం, కళాసాహిత్యాలు వికసిస్తాయి. చైతన్యం భౌతిక వాస్తవికతకి మూలం కాదు. భౌతిక వాస్తవికతే చైతన్యానికి మూలం. ఉత్పత్తి సంబంధాల్లో యాజమాన్య స్థానంలో వున్నవాళ్లు ఒక వర్గంగా వుంటే, కేవలం శారీరక శ్రమతో బతికేవాళ్లు మరొక వర్గంగా వుంటారు. ఉత్పత్తి శక్తులకీ, ఉత్పత్తి సంబంధాలకీ మధ్య అనుగుణ్యత

పోయినప్పుడు ఉత్పత్తిలో సంక్షోభం వస్తుంది. ఉత్పత్తిశక్తులకి ఉత్పత్తి సంబంధాలు సంకెళ్లుగా మారుతాయి. ఆ దశలో సామాజిక విప్లవం వస్తుంది. విప్లవంతో సామాజిక పునాదిలో గుణాత్మకమైన మార్పు వస్తుంది. ఈ మార్పులు క్రమంగా న్యాయశాస్త్రం, విద్యావిధానం, రాజకీయాలు, సాహిత్యం వంటి ఉపరితలంలో కూడా మార్పులు తెస్తాయి. దీన్నే గతితార్కిక చారిత్రిక భౌతికవాదం అంటారు. ఆర్థికవ్యవస్థలోనూ, సాహిత్యం వంటి చైతన్య రూపాల్లోనూ సంభవించే మార్పుల్ని విశ్లేషించడానికి, సాహిత్యం, రాజ్యాంగయంత్రం వంటి ఉపరితల అంశాల మధ్య అన్యోన్య సంబంధాల్ని విశ్లేషించడానికి గతితార్కిక భౌతికవాదం శాస్త్రంగా, శస్త్రంగా ఉపయోగ పడుతుంది. మానసిక, శారీరక శ్రమల విభజన, స్త్రీ పురుషుల మధ్య శ్రమ విభజన, పల్లెలకీ పట్టణాలకీ మధ్య శ్రమ విభజన వర్గ సమాజ లక్షణాలు. వర్గ సమాజంలో వర్గ ముద్ర లేని ఆలోచన కానీ, ఆవేశం కానీ, అభిప్రాయం కానీ, సిద్ధాంతం కానీ వుండవు. సమాజ భౌతిక సంపద మీద ఏ వర్గానికి అధికారం వుంటుందో సమాజ ఆర్థిక సంపద మీద కూడా ఆ వర్గానికే అధికారం వుంటుంది. ఆర్థిక పునాది మీద ఏ వర్గానికి అధికారం వుంటుందో ఆ వర్గానికే రాజ్యంగ యంత్రం మీద అధికారం వుంటుంది. సమాజంలో నిర్దిష్ట పునాదికి అనుగుణంగా నిర్దిష్ట వర్గాలకి విలక్షణమైన ఆలోచనలూ, సిద్ధాంతాలూ, విశ్వాసాలూ, జీవన దృక్పథాలూ వుంటాయి.

వర్గ సమాజంలో అస్తిత్వంలో వుండే అన్ని వర్గాలకీ వాటి భౌతిక పునాదుల్నుంచి వాటి సాహిత్యం, నైతిక విలువలూ, తాత్విక దృక్పథం, భ్రమలూ మొదలైన మొత్తం ఉపరితలం రూపొందుతుంది. కానీ ఆర్థిక రాజకీయాధికారం వున్న పాలక వర్గానికి రాజ్యంగ యంత్ర ఆమోదం వుంటుంది. కాబట్టి అధికారవర్గ సాహిత్యమే సమాజంలో ప్రబల సాహిత్యంగా వుంటుంది. సమాజంలోని వివిధ వ్యక్తులు, సమూహాలు, శ్రేణులు, కులాలు, వర్గాలు తమని తాము దర్శించుకొని, చారిత్రకంగా నిర్వచించుకుని, కార్యాచరణ నిర్దేశించుకునే అంతర్-బాహిర మథనంలో భావ విస్ఫోటనంగా సాహిత్యం ఉద్భవిస్తుంది.

ఇరవయ్యో శతాబ్దంలో అరవయ్యో దశాబ్దం యావత్తు ప్రపంచాన్నీ కుదిపి వేసిన వెల్లువల దశాబ్దం. యుద్ధాల్ని, కల్లోలాల్నీ , విప్లవాల్ని, వైఫల్యాల్ని చవిచూసిన శతాబ్దంలో ఓ ఓడిపోని మహత్తర స్వప్నాన్ని యిచ్చిన దశాబ్దమది. ప్రపంచ సోషలిస్ట్ విప్లవ గమనంలో ఒక శాస్త్రీయ పోరాట సాధనంగా, చైనా విప్లవంలో ప్రయోగాత్మకంగా రాటుదేలిన ఆయుధంగా ముందుకొచ్చిన గొప్ప శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం (జిపిసిఆర్) ప్రపంచ విప్లవశక్తులకు కొత్త ఊపిరినిచ్చింది. ఆ శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం మార్క్సిజం, లెనినిజం, మావోయిజం సమకూర్చిన అత్యంత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/50+Yella+Virasam+Payanam+Prabhavam**

* * *